# ప్రళయం తెచ్చిన ప్రణయం

బదరీనాథ్

స్టేషన్ మాస్టర్ కూలీని పిలుస్తున్నాడు. 'ఒరేయ్ రామూ', రామూకా కేక వినిపించలేదు. గేటు నానుకుని తియ్యని కలలు కంటున్నాడు 'రామూ' స్టేషన్ మాస్టర్ మళ్ళీ అరిచాడు గొంతు బ్రద్ధ లయ్యేలా. ఈ గర్జన రామూనిలేపి కూర్చో బెట్టింది. ఉలిక్కిపడి కళ్ళు నులుముకుంటూ స్టేషన్ మాస్టర్ దగ్గరకు పరుగెత్తుకు వచ్చాడు.

"పాసింజర్ వస్తోంది. కాగడాతీసుకుపోయి ప్లాట్ ఫారంమీది లైట్లువెలిగించు ఇంకా ఇరవై నిమిషాల టయిముంది చూడూ ఇవాళ జగన్ వస్తున్నాడు. శశి అతణ్ణి స్టేషన్ లోనే కలుసు కోవాలంది. తప్పదట అంచేత దీపాలువెలిగించి ఓ లాంతరు తీసుకుని శశిని స్టేషన్ కి తీసుకురా." స్టేషన్ మాస్టర్ అన్నాడు. రామూప్లాట్ ఫారం మీద దీపాలువెలిగించి ఒకలాంతరుపట్టుకుని మాస్టర్ యింటికి వెళ్ళాడు, దాదాపు ఒంటిగంట న్నరయింది. రైట్ టైమయితే ఇరవై నిమిషా ల్లో రావాలి ట్రెయిన్.

అపాసెంజరు కెళ్ళేముగ్గురు ప్రయాణీకులు షెడ్డులో నిశ్చింతంగా కూర్చున్నారు, తలమించి చెవులమీదుగా శాలువాకప్పుకుని చుట్టకాలుస్తూ నిద్రపట్టక బాధపడుతూన్న తాతయ్యొకడు, గాఢ నిద్రాదేవి కౌగిల్లో ఒదిగి పడుకున్న మాతాశిశు వులూ. కీచురాళ్ళరొద స్టేషన్ మాస్టర్ గారికి మహా జోరుగా వినిపిస్తోంది.

... ఇంతలో టెలిఫోన్ బెల్ మ్రోగింది. వచ్చినవార్త యేమిటంటే. వెనకస్టేషన్ పట్టాలు తప్పిపోవడంవల్ల రైలు టోలాకొట్టింది వివరాలు మాత్రం తెలియవు. స్టేషన్ మాస్టర్ చేతిలోవున్న ఫోన్ జారిపోయింది. నిశ్చేష్టుడుగా నుంచున్నాడు. అప్పుడే రామూ శశిని తీసుకవచ్చాడు.

నిశ్చేష్టుడైవున్న తండ్రినిచూసి శశినిశ్చేష్టు రాలైంది.

"ఏమిటినాన్నా. ఇలావున్నారేం?"

"అమ్మా...." మాస్టర్ నిజాన్ని దాచేందుకు చేసే ప్రయత్నం విఫలమవుతోంది,

"నాన్నా. చెప్పండి" భుజాలుపట్టుకుని ఊపే సిందిశశి

"ఏంచెప్పనుశశీ రైలు పట్టాలు తప్పిపడి పోయింది."

"ఆ," శశి నోటమాట రాలేదు.

మాస్టర్ ఖంగారుపడ్డాడు. కాని రామూ కాస్త ధైర్యం చెప్పాడు. శశి తేరుకుంది. "నాన్నా, మనం ఆ స్టేషనుకి వెళదాం, నడు, నడు నాన్నా" ఉద్వేగంతో అందామె.

"అలాకాదమ్మా. రేప్రొద్దుటే వెళదాం లేక పోతే— మనకోగంటవుంటే అన్నిసంగతులు తెలుస్తాయ్."

చాలాకష్టంమీద శశిని ఊరుకోబెట్టగలిగాడు, స్టేషన్ మాస్టర్.

తెల్లవారింది. రైలుపడ్డ స్టేషన్ కి బయల్దే రారు, తండ్రీ కూతుళ్ళు,

ఆ ప్రదేశం చాలా భీభత్సంగా వుంది, కొన్ని పెట్టెలు నామరూపాలు లేకుండా పోయినై. కొన్ని కంపార్టుమెంటుల క్రిందనుంచి సందు ల్లోంచి సన్నని మూలుగు వినిపిస్తోంది, కొందర్ని స్ట్రెచ్చర్ మీద అంబ్యులెన్స్ కార్లలో యెక్కి స్తున్నారు. శశి పిచ్చిదానిలా వెదకడం ప్రారం భించింది. మాస్టర్ అడిగాడు, "ఈకారుకిముందు కారులో ఎవరైనా తీసుకెళ్ళారా?"

"లేదు, ఇదే మొదటికారు" డ్రైవరు చెప్పాడు, ముందుగా స్టేషన్ మాస్టర్ కారులో వెదికాడు,

కాని గాయాలు తిన్నవాళ్ళలో 'జగన్ లేడు, అప్పటికి యీతనికి తీసినశవాల్లో జగన్ శరీరం కనిపించలేదు. మాస్టర్ ఆతురతతో అన్ని శవాలనూ పరీక్షిస్తున్నాడు. అంతలో శశి 'కెవ్వు' మని అరిచి ముందుకు పడిపోయింది. మాస్టర్ గాభరాగా అక్కడికి పరుగెత్తాడు.

"అమ్మా... శశీ..."

శశి కళ్ళవెంట నీళ్ళు కారుస్తూ గాద్గదికంగా అన్నది. "అటు చూడు నాన్నా. అది మన జగన్ శరీరం కాదూ?" మాస్టర్ అటు చూసేడు. ఆ శవం ఆనమాలు తెలియటంలేదు. మొహం పూర్తిగా చితికిపోయింది. ఆయన అన్నాడు. "అది మన జగన్ కాదమ్మా. ఎవరో నిర్భాగ్యుడు మన జగన్ యిలా వుండడు. అయినా మొహం ఆనమాలు లేందే?"

"కాదునాన్నా. ఇదిమన జగన్ శరీరం. చూడూ, ఆపులెన్ గ్రీన్ ట్రౌజర్ మన జగన్ కే వుంది. జగనే నాన్నా".

"పిచ్చిదానా. అల్లాంటి ఉలెన్ గ్రీన్ ట్రౌజరులు చాలామందికుంటాయ్ తల్లీ"

"లేదు నాన్నా. మూడునెల్ల క్రిందట మెద్రాసులో వున్నప్పుడు నేనే అదిసెలక్టు చేసిచ్చానాయనకి. నాకుబాగా జ్ఞాపకం జగన్ . మన జగన్.. " మాస్టర్ నమ్మక తప్పిందికాదు. శవానికి దహన సంస్కారాలు జరిగిపోయినై.

జగన్ స్టేషన్ మాస్టర్ కి అల్లుడూ మేనల్లుడుకూడాను శశి, జగన్ లు చిన్నప్పట్నుంచీ అమితంగా ప్రేమించి పెళ్ళిచేసు కున్నారు. జగన్ బెంగుళూరలో పైలెట్ గా వుంటున్నాడు. నెలరోజుల క్రితం శశితండ్రి యింటికివచ్చింది తల్లిని చూడ్డంకోసం. నెలపూర్తికాగానే జగన్ వద్దనుంచి ఉత్తరం వచ్చింది. ఇరవై తొమ్మిదో తారీఖున రాత్రి పాసెంజరులో అక్కడికొచ్చి మర్నాడు శశిని తీసుకెళ్తానూ అని. ఏమైనా సరే ఆరోజున వచ్చితీరతానని గూడా వ్రాసేడు. ఉత్తరం చూస్తూ శశికళ్ళవెంట కన్నీటి ధారలుగు మ్మరిస్తోంది. మాస్టర్ సహించలేక, మాట్లాడలేక తనూ రెండు కన్నీటి బిందువులు జార్చేడు.

తెల్లవారి లేచి చూసేసరికి శశి యింట్లో కనుపించలేదు. భార్యా భర్తలహృదయాలు కంపించి పోతున్నయ్. పెరట్లోని నూతి గిలకకి తాడుకట్టబడి అగిపేటిలోకి జార్చ బడివుంది. ధ్వనికాకుండా చప్పుడు కానివ్వకుండా పోయే టందుకు శశి తాడుద్వారా నూతులోనికి దిగి ఆత్మహత్య చేసుకుందని తెలుసుకోగానే ఇద్దరూ స్థంభించి పోయారు చుట్టుప్రక్కల వాళ్ళూ మూగటమూ శశి శీతలదేహం పైకిరావడమూ జరిగింది. . శశి భూదేవిలో కలిసిపోయింది. కన్నకూతుర్ని మట్టిలోకలిపి యింటికి రాగానే స్టేషన్ మాస్టర్ కి వైరొచ్చింది. అందులో సంగతేమిటంటే ... "నిన్న బయల్దేరలేకపోయేను. ఈవాళ ప్రొద్దుటి ట్రెయినులో బయల్దేరుతున్నా. అంటే అక్కడికి మూడున్నర గంట్ల బండిలో దిగుతాను,

'జగన్'

స్టేషన్ మాస్టర్ కొయ్యబొమ్మ అయి పోయేడు. చేతిలో వున్న వైరు జారిపడిపోయింది. మధ్యాహ్నం మూడున్నరకి వికృతంగా అరుచుకుంటూ పెద్దగోలచేస్తూ అపల్లెటూరి ప్లాట్ ఫారం ప్రక్కన పాసింజెరు ఆగింది విషాద వదనంలో స్టేషన్ మాస్టర్, ఫస్ట్ క్లాసులోంచి దిగిన తన అల్లుణ్ణి చూసి భోరున యేడ్చేడు వారి ఉండబట్టలేక జగన్ ని కౌగలించుకున్నాడు. పిచ్చివాడిలా అరుస్తున్నాడు జగన్ కిదేమీ అర్థం కాలేదు, కాని అతని హృదయం చెప్పరాని ఆవేదనని అంటూన్ని పొందుతోంది చివరికి రాముూనోటివెంట జరిగిన సంగతిపూర్తిగా తెలుసుకున్నాడు జగన్.

మూడోనాడు జగన్ ప్రయాణ మయ్యాడు

"ఇప్పుడే వెళ్లాలా, ఓనెల్లాళ్లు సెలవు పెట్టి గూడదూజగన్, "

"లేదు మామయ్యా, సెలవులేదు. వెళ్ళిపోవాలి " బరువైన వేడినిట్టూర్పుతో వచ్చినమాటలివి, మాస్టర్ అడ్డుచెప్పలేదు.

నాలుగో రోజున స్టేషన్ మాస్టర్ కి మరో వైరొచ్చింది.

జగన్ మోహన్ నడుపుతూన్న విమానం ప్రమాద వశత్తూ కొండలమధ్య పడిపోయి, అతను మరణించాడు. అతని కుటుంబానికి మా సానుభూతి "

స్టేషన్ మాస్టర్ కొయ్యబొమ్మ అయిపోయాడు, చేతిలోని వైరు జారిపడి పోయింది,